18122024-MAI-04_Layout 1 12/18/2024 2:17 AM Page 1



'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com



నమస్తే తెలంగాణ

## జమిలి ఎన్నికలు

**సార్వత్రిక ఎన్నికల్లో** సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో బీజేపీ ఈసారి 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' వంటి క్లిష్టమైన కార్యాలను తలకెత్తుకోదని అనుకున్నారు. సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేయాల్సిరావడమే అందుకు కారణం.అయితే, ఈ అంచనాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ఏకకాల ఎన్నికల గురించి ప్రస్తావించారు. అంతులేని ఎన్నికల చక్రభ్రమణంలో నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని నొక్కిచెప్పారు. అన్నట్టే బిల్లులను సిద్ధం చేసి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడం, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపడం చకచక జరిగిపోయాయి. అయితే, నాలుగు చట్ట సవరణలు, 18 రాజ్యాంగ సవరణలు చేస్తే గానీ జమిలి ఎన్నికలు సాధ్యం కావనే విషయం గమనార్హం.

మాజీ రాష్ట్రపతి కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ, గత మార్చిలో సమర్పించిన నివేదికలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' భావనను బలంగా సమర్థించింది. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనాపరమైన సుస్థిరత, విధానపరమైన స్పష్టత ఏర్పడి దేశానికి మేలు కలుగుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రక్రియ ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందని, అనవసరమైన హైరానా తప్పుతుందని, అధిక ఓటింగ్ నమోదుకు అవకాశం ఉంటుందని, దేశంపై ఎన్నికల నిర్వహణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఆ కమిటీ సూచించింది. పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని, అదేవిధంగా 100 రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సూత్రప్రాయంగా అనేక పార్టీలు ఈ మార్పులకు అనుకూలమే అయినప్పటికీ అవి జరిగే తీరుతెన్నుల పైనే అనేక అనుమానాలున్నాయి. వాటి నివృత్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. బిల్లులు ఓటింగ్‌కు వచ్చేది బడ్జెట్ సమావేశాల్లోనే కనుక దేశంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను రాబట్టాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల అనుసంధానం ఎప్పుడు, ఎలా జరుగుతుందనే విషయంలో స్పష్టత రావాలి. అందుకు దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాలి.

నిజానికి ఏక కాల ఎన్నికల విషయమై దేశంలో ఏకాభిప్రాయం లేదు. దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు. ఎన్నికల వ్యయం తగ్గడం మొదలుకొని ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దాకా పలు కారణాలను దీని సమర్థకులు చూపిస్తుంటారు. ప్రాంతీయ అస్తిత్వాలు, ఆకాంక్షలు వెనుకతట్టు పడతాయని, సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుందని, లోక్‌సభతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరిపితే జాతీయవాద ఎజెండా ముందుకు వచ్చి రాష్ట్రాల ప్రాధాన్యాలు నిర్ణయాత్మకం కాకుండా పోతాయనేవి వ్యతిరేకుల ప్రధాన అభ్యంతరాలు. ఈ నేపథ్యంలో జమిలి వంటి సుదూర పర్యవసానాలు కలిగిన మార్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగువేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

> ● ముందు ఈసీకి ఎన్నికలు పెట్టండి
>
>
>
> 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సంగతి తర్వాత గానీ, ముందు ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు నిర్వహించండి. రాష్ట్రపతిని ఎన్నికల ద్వారా నియమిస్తున్నప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎందుకు ఎన్నుకోకూడదు?
>
> - ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర మాజీ సీఎం

# సంకెళ్ల సవ్వడికి జడిసేదెవ్వరు?

**ప్రభుత్వాధినేతల మానసిక స్థితి, అవగాహన సామర్థ్యం, చర్యల చొరవ ఆయా కాలమాన పరిస్థితులపైనే కాదు, భావితరాలకూ కీలకమైన ఉదాహరణలుగా మిగిలిపోతాయి. అందువల్లనే పాలకులు భిన్నమైన పేరు ప్రఖ్యాతులతో చరిత్రలో నిలిచిపోతారు. దేశానికి ప్రధానులుగా, ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఎంతోమంది నేతలకు పలు కారణాల వల్ల అవకాశాలు దక్కుతాయి. కానీ, అందులో పాలకులందరూ ప్రజల మస్తిష్కంలో మిగిలిపోరు. అయితే మంచి చేసిన నేతలనే జనం గుర్తుంచుకుంటారా అంటే, కీడు చేసిన ఏలికల పేర్లనూ మననం చేసుకుంటూనే ఉంటారు. అందుకే కదా ఔరంగజేబు, తుగ్లక్, ఘోరీ లాంటి కొందరు చక్రవర్తులు మదిలో మెదిలితే, జనానికి ప్రత్యేకమైన భావన కలుగుతుంది.**

డాక్టర్ ఆంజనేయ గౌడ్

ఏడాది దాటినా, అనామక సర్కార్‌గా మిగిలిపోవడంతో, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుర్తింపు రోగంతో విలవిలలాడిపోతున్నది. నా మాటే శాసనం అని శిగమెత్తినా, బుల్డోజర్లు పంపినా, బేడీలు వేసినా ఇంకా ముఖ్యమంత్రిగా గుర్తించరా? ఏ పాలకుడూ ఊహించని ఈ సమస్య పాపం సీఎం రేవంత్‌రెడ్డికి వచ్చి పడింది. అందువల్లనే గుర్తింపు కోసం గద పట్టుకొని అన్ని వర్గాలనూ తరమడం మొదలుపెట్టిండనే అసలు సంగతి అల్లు అర్జున్ అరెస్టుతో తెలిసింది. వాస్తవానికి సంధ్య థియేటర్ దుర్ఘటన రాష్ట్ర ప్రజలను కలచివేసింది. విచారణలో దోషులుగా తేలితే అల్లు అర్జున్‌తో సహా ఆ దుర్ఘటనకు కారణమైనవారికీ తగిన శిక్ష విధించాలనే అందరూ కోరుకుంటారు. అలాగే నివారించగలిగే అవకాశం ఉండి కూడా చేష్టలుడిగి చోద్యం చూసిన సర్కార్ యంత్రాంగం కూడా దోషినే కదా? ప్రజల ధన, ప్రాణ, మానాలకు రక్షణ కల్పించాల్సిన హోంశాఖ మంత్రిత్వ శాఖను వెలగబెడుతున్న రేవంత్‌రెడ్డి కూడా రేవతి మృతికి బాధ్యత వహించక తప్పదు కదా? ప్రభుత్వం దుర్ఘటన అనంతరం అల్లు అర్జున్ అరెస్టుతో ఎంత హడావుడి చేసినా, సామాన్యులు సామాజిక మాధ్యమాల్లో సర్కార్ వైఫల్యాన్ని కడిగిపారేశారు. పైగా నటులను చులకన చేసి మాట్లాడుతూ, కేవలం ధనార్జన కోసం వెంపర్లాడే వారిగా సీఎం స్థాయిలో రేవంత్ రెడ్డి అభివర్ణించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా 'నేనే స్టార్‌ను, ఉంటే గింటే అభిమానులు నాకుండి తీరాలి గానీ' అంటూ అసలు తనలోని జెలసీని రేవంత్ బయట పెట్టుకున్నాడు. ఇప్పటికే హైడ్రా తదితర అనాలోచిత చర్యల కారణంగా రియల్ రంగం అమరావతి వైపు అడుగులు వేసింది. ఇప్పుడు సినిమా రంగం సైతం సర్దేసుకుంటే రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో మరింత గందరగోళం అలుముకునే ప్రమాదం ఉన్నది. వివిధ రంగాల్లో జరిగే ఆరోగ్యకర ఆర్థిక లావాదేవీలు కేవలం వాటికే పరిమితమై ఉండవు.

ఈ విధంగా భయాన్ని సృష్టించి, పాలకుడిగా గుర్తింపు పొందాలనే వింత పోకడతో పాటు, తెలంగాణ చరిత్ర, అస్తిత్వాన్ని అటకెక్కించి, తనే కొంగొత్త దేవుడిగా కనిపించాలనే వికారమైన ధోరణి రేవంత్ రెడ్డి సర్కార్‌లో రోజురోజుకూ పెరిగిపోతున్నది. సినీ నటులపై నోరు పారేసుకున్నట్టే, లగచర్ల ఘటనకు ముందు కూడా సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని గిరిజన లంబాడీలపై రేవంత్‌రెడ్డి దురభిప్రాయాన్ని బయటపెట్టాడు. వికారాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో మా ప్రాంతంలో వందల కోట్ల ఆస్తులు కలిగిన స్థితిమంతులైన చాలామంది లంబాడీలున్నారని సెలవిచ్చారు. కొడంగల్ ప్రాంతంలో పేద గిరిజనులైన లంబాడీలపై ఎవరైనా ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేస్తారా? కేవలం రేవంత్ రెడ్డి గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో, లంబాడీల జనసంఖ్య ఆ నియోజకవర్గంలో ఉండటమే రేవంత్‌రెడ్డి అక్కసుకూ, రైతుల అరెస్టులకూ, ఫార్మా పేరిట లగచర్ల చుట్టుపక్కల గిరిజన రైతుల భూముల సేకరణకూ కారణంగా కనిపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతి చర్యకు ముందూ వెనక కాస్త జాగ్రత్తగా గమనిస్తే ఏదో సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత ద్వేషాన్ని బయటపెడుతూనే ఉన్నారు. ఆ ధోరణిలోనే కాళేశ్వరం నుంచి తెలంగాణ తల్లి ప్రతిమ వరకు ప్రతి చారిత్రక అంశమూ ముఖ్యమంత్రి వక్ర లక్ష్యానికి గురిగా మారిపోయింది. తరాల పాటు తెలంగాణ ఉప్పొంగేలా, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం మధ్యలో అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించి కేసీఆర్ చరిత్రను చెక్కితే, దాని ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ వివాదాన్ని కాంగ్రెస్ సర్కార్ రాజేసింది. దాన్ని దాచుకునేందుకు తెలంగాణ తల్లి ప్రతిమ గందరగోళాన్ని సృష్టించి ఆనందపడే ప్రభుత్వం, ప్రజల దృష్టిలో ఎంత పొట్టిదిగా, ఉట్టిగా మారిపోతుందో ఎవరికైనా అర్థమైపోతుంది కదా! వికాస్‌రాజ్ మరిచి, వివాదాలను నమ్ముకొని, విలనిజంతోనే వెలగాలని రేవంత్‌రెడ్డి సర్కార్ విశ్వసిస్తున్నదని ఏడాది పాలన అందరికీ అర్థం చేయించింది. రేవంత్‌రెడ్డి సర్కార్ ఏడాదిగా అనుసరిస్తున్న ప్రతి చర్య వెనక, ఏలుతున్న వారి వ్యక్తిత్వ లోపంతో పాటు మరెన్నో లోతైన కారణాలున్నాయి. అందువల్లనే అదానీతో దోస్తానా, ప్రపంచ బ్యాంకుతో ఒప్పందాలు, ఎన్‌కౌంటర్లు, అస్తిత్వం, చరిత్రపై మిడతల దండులా దాడి మొదలుపెట్టారు. ఈ విధ్వంసక పాలనా నమూనా కొత్తగా రేవంత్‌రెడ్డి సర్కార్ కనుగొన్నదేం కాదనే వాస్తవం తెలంగాణ సమాజానికి తెలుసు.

> **ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణ పద నిషేధమే కాదు, చివరికి సామాజిక శాస్త్రాలనూ రద్దుచేయాలనే ఎత్తుగడలను సైతం వేసింది. వనరులను కొల్లగొట్టే ప్రపంచ బ్యాంకు ఆర్థిక నమూనాకు ఆశ్రిత వర్గాలుగా మారి, రాజకీయ పబ్బం గడుపుకొంటున్న నేతలకు టూరిజం, టార్చర్ తప్ప టార్చ్ బేరర్‌గా నిలవాలనే దృక్పథం అసలే ఉండదు. ఇలాంటి నాయకగణానికి సర్కార్ ప్రాధాన్యాల్లో సంకెళ్లు, జైళ్లు సహజంగానే కీలకాంశాలుగా ఉంటాయి.**

ఆ ఎజెండాలో భాగంగానే రేవంత్‌రెడ్డి సర్కార్ ఫార్ములా-ఈ రేస్‌ను వివాదాస్పదం చేసి, కేటీఆర్‌ను జైలుకు పంపాలని ఉబలాటపడుతున్నది. దేశంలో పదేండ్ల పాలనా కాలంలో వనరులు, అవకాశాల సృష్టి దృష్టికోణాన్ని పాలనా వ్యవస్థకు కల్పించి, సత్వర, సమతుల్య అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో సాధ్యం చేసింది కేసీఆర్ ప్రభుత్వం. ప్రపంచబ్యాంకు పాలసీల ప్రేరణతో, జడత్వంలా మారిన పైస్థాయి అధికారిక వ్యవస్థ గీసిన గీతలు, రాసిచ్చిన రాతల్లో తల మునకలయ్యే సర్కార్‌ల తీరును, నవీన మార్గంలో పరుగులు పెట్టించింది కేసీఆర్ ప్రభుత్వం. అంకెల విన్యాసాలకు దూరంగా, పునాదిలో ఉత్పాదకత సూత్రాన్ని నమ్మి, ఆచరణలో పెట్టి ఫలితాలు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లు, ప్రపంచబ్యాంకు లాంటి వ్యవస్థలు అధికారిక వ్యవస్థల్లో ఏర్పర్చుకున్న లాబీల ప్రయత్నాలను కనిపెట్టుకొని, పాలనను రాష్ట్ర అవసరాల కొలమానంలో నడిపించడం అంత సులభంగా జరిగిపోదు. సవాళ్లను స్వీకరించే సహజ స్వభావం కలిగిన కేసీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అలాంటి అవాంతరాలను ఎన్నింటినో అధిగమించి, ఆరోగ్యకరమైన ఆర్థికవ్యవస్థను నిర్మించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఆ విజయాలనే ఆర్బీఐ హ్యాండ్‌బుక్ కూడా శాస్త్రీయ గణాంకాధారిత వివరాలతో వెల్లడించింది. అయినా సరే, కరెంట్ వెలుగుల్లో, పారిన నీళ్లల్లో, పండిన ప్రగతిలో విషం కుమ్మరించి, కటకటాల్లోకి కేసీఆర్ కుటుంబాన్ని నెట్టాలని రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు కొనసాగిస్తుండటం దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనం.

వాస్తవానికి ఏడాది కాలంగా బీఆర్ఎస్ నిర్మాణాత్మక విపక్షంగా ఆందోళన బాటపట్టిన జనానికి అండగా నిలబడింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఒత్తిడి పెంచుతున్నది. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో, శ్రమించి నిర్మించుకున్న ప్రగతి మొత్తం పలుచబడిపోతుంటే ప్రజల రాజకీయశక్తిగా బీఆర్ఎస్ మౌనంగా ఉండగలదా? ముందే సమాచారం అందించి, వన భోజనాలకు వెళ్లినట్టుగా గురుకులాలకు బైలెల్లి, ఖరీదైన నీళ్ల బాటిళ్లు, రుచికరమైన వంటలతో ఒంటిపూట విందారగించొచ్చిన ముఖ్యమంత్రి, వారి మంత్రి మండలికి తెల్లారే సరికి ఎలుకల కాటుకు గురై అనారోగ్యంతో అల్లాడుతున్న విద్యార్థినుల వార్త ఎలా జీర్ణమై ఉంటుందో? విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నా, లగచర్ల గిరిజనులు పోరుబాట పట్టినా, రైతుల చేతులకు బేడీలు వేసినా, దిలావర్‌పూర్ గుండెలు మండినా ఇలా ఏం జరిగినా కాంగ్రెస్ అగ్రనేతలు కుట్రకోణం కథలు అల్లుతున్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ కథలను చూసే శివసాగర్ 'దేఖో దేఖో దేఖో దేఖో/ ఇందిరిస్టు గారడీ/ రాజకీయ రసడోలలో/ పసందైన ప్యారడీ' అని తను రాసిన కవిత్వంలో ఈసడించుకున్నారు.

> **తాము నమ్ముకున్న సంకెళ్లు.. రాష్ట్రం కోసం బీఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తున్న సమరాన్ని నిలువరించగలవని రేవంత్‌రెడ్డి సర్కార్ కలగనడం విడ్డూరం. అధిపత్యం కోసం దురాశపరులు చేసే రాజకీయాలు, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం ఉద్యమ శక్తులు నడిచే మార్గాన్ని అడ్డుకోజాలవన్నది చరిత్ర చెప్తున్న సత్యం. ఈ హస్తం సర్కార్ వినిపిస్తున్న సంకెళ్ల సవ్వడికి జడిసేవారెవ్వరూ లేనే లేరు.**

ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కలుగజేసుకొని రేవంత్‌రెడ్డి సర్కార్ అరాచకాలను అపాలని ఆలోచనపరులంతా గాంధీ కుటుంబంపై ఒత్తిడి తేవాలి. అయినా, అదానీ అంశంలోనే తలోదారిలా వ్యవహరిస్తున్న రేవంత్, రాహుల్‌లు, రాష్ట్రం కోసం మాత్రం ఒకరిమాట మరొకరు వింటారని ఆశించలేం. కాంగ్రెస్ సర్కార్ మనకు వినిపిస్తున్న సంకెళ్ల సవ్వడి వెనక, దోపిడి శక్తుల పన్నాగముందనే సత్యాన్ని అర్థం చేసుకుందాం. ఆ ప్రజాస్వామిక దృక్పథంతోనే చెరసాలల్లో మగ్గుతున్న లగచర్ల రైతుల కోసం నిలబడదాం. రాలిపోతున్న గురుకులాల విద్యార్థులకు అండగా మాట్లాడుదాం. తెలంగాణ స్వీయ సంస్కృతి, అస్తిత్వం, చరిత్రపై జరుగుతున్న దాడినీ తిప్పికొడదాం. పోరాడుతున్న కేటీఆర్ అరెస్ట్ కోసం, కాంగ్రెస్ సర్కార్ పేనుతున్న కుట్రలనూ ఎదిరిద్దాం.

**(వ్యాసకర్త: రాష్ట్ర సోషల్ అథారిటీ మాజీ చైర్మన్)**

> విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నా, లగచర్ల గిరిజనులు పోరుబాట పట్టినా, రైతుల చేతులకు బేడీలు వేసినా, దిలావర్‌పూర్ గుండెలు మండినా ఇలా ఏం జరిగినా కాంగ్రెస్ అగ్రనేతలు కుట్రకోణం కథలు అల్లుతున్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ కథలను చూసే శివసాగర్ 'దేఖో దేఖో దేఖో దేఖో/ ఇందిరిస్టు గారడీ/ రాజకీయ రసడోలలో/ పసందైన ప్యారడీ' అని తను రాసిన కవిత్వంలో ఈసడించుకున్నారు.

# కర్షకుల పట్ల కనికరం లేని కాంగ్రెస్

*సముద్రంలో తెరచాపతో నావ నడిపే నావికునికి గాలివాటాన్ని పసిగట్టి దాన్ని దరికి చేర్చే తత్వం సహజంగా ఉన్నట్టే.. సమస్య మూలాలు ఎరుకైనోడికి పరిష్కారం ఎరుకైతదట. అలాగే కొంతమందిలో నాయకత్వ లక్షణాలు సహజంగానే ఉంటాయి. అలాంటివారే విపత్కర పరిస్థితుల్లోనూ చాకచక్యంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతారు. ఆ కోవకు చెందిన నాయకుల్లో కేసీఆర్ ప్రథమస్థానంలో ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుత ప్రభుత్వ పాలనను పరిశీలిస్తే ఆ విషయం ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.*

ఆర్ఆర్ఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలను పాలకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. గద్దెనెక్కిన ఏడాదిలోనే ఊహకందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ప్రజా విజయోత్సవాల పేరిట ఉత్తర ప్రగల్భాలు పలికారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేసిందని, సంక్షేమ పథకాలు అమలుపరిచిందని, కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని అదిరిపోయే లెవెల్‌లో డప్పు కొట్టుకున్నారు. కానీ, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి.

బీఆర్ఎస్ సర్కార్ పాలనలో పదేండ్ల పాటు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకున్న తెలంగాణ మళ్లీ ఎమర్జెన్సీ రోజులను చూస్తున్నది. నాటి నిర్బంధ కాండను కాంగ్రెస్ సర్కార్ పాలన తలపిస్తున్నది. బందూకు లేని ప్రజాస్వామిక తెలంగాణలో వెనుకటి పోలీస్ కవాతుల శబ్దాలతో తెల్లవారే రోజులు వచ్చాయి. నయా ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. హక్కుల గురించి నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నారు. పోరాడితే సస్పెండ్ చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ నియంతృత్వ రాజ్యమే. నిర్బంధ సామ్రాజ్యంలో పన్నెండు నెలల్లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఫార్మా సిటీ తమకు వద్దని చెప్పినందుకు 40 మందికి పైగా లగచర్ల గిరిజన రైతులకు సంకెళ్లు వేశారు. వారిని జైల్లో నిర్బంధించి అరిగోస పెడుతున్నారు. రైతులకు గుండెపోటు వచ్చినా కనికరించకపోవడం దారుణం.

> **ఎన్నికల ముందు పిడికిలెత్తి మరీ గర్జించి చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ, కుటుంబ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తూ, కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని చెప్తూ అనవసరమైన అంశాలను తెరపైకి తీసుకొస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. తద్వారా రేవంత్ కొత్త ట్రెండ్ సృష్టించారు.**

ఇదిలా ఉంటే.. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ అంటూ హైడ్రా పేరిట హంగామా చేశారు. అప్పోసొప్పో చేసి కట్టుకున్న ఇండ్లను కూల్చి బీద, మధ్యతరగతి ప్రజలను నిస్సహాయులను చేశారు. వందల కుటుంబాలను రోడ్డున పడేశారు. దిక్కుతోచక చాలామంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎంతటి దారుణం. గూడు లేనోనికి ప్రభుత్వం గూడు కల్పించాలె. అంతేగానీ, ఉన్న గూడును చెదరగొట్టకూడదు. కూడులేనోనికి సన్నబియంతో కూడుపెట్టాలె. అంతేతప్ప, కలుషితమైన బువ్వను తినిపించి పిల్లల ప్రాణాలను బలిగొనవద్దు. గుడ్డను ప్రసాదించాలె గానీ, ఇచ్చే గుడ్డ (బతకమ్మ చీర)ను లాక్కొని నేతన్నల చావులకు కారణం కావొద్దు.

అసత్య ప్రచారాలు, అసాధ్యపు గ్యారెంటీలు, అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అయితే, అహంకార ధోరణితో విచక్షణ కోల్పోయి గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని అంగీకరించకుండా, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుచేయకుండా, ఆరు గ్యారెంటీల ఊసెత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారు. కళ్లు మూసుకొని పాలు తాగే పిల్లి తననెవరూ గమనించడం లేదని భావించే చందంగా సాగుతున్న పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలన ఎందరికో ఆదర్శం. తొమ్మిదేండ్లలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్‌ను కేసీఆర్ సర్కార్ సరఫరా చేసింది. ఏటా ఎకరానికి రూ.10 వేలు పెట్టుబడిసాయం అందించింది. నిరుడు వానకాలం పంట నాటికీ సుమారు రూ.80 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేశారు. ఈ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు ప్రశంసించాయి. మోదీ సర్కార్ సైతం కాపీ కొట్టింది. రేవంత్ రెడ్డి కూడా రైతుబంధు స్థానే రైతుభరోసా పేరిట ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ చేస్తానని నూటొక్క దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల సంగతి ఎప్పుడో మర్చిపోయారు. ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసినప్పటికీ, దాని వల్ల ఆటో డ్రైవర్ల జీవితం అస్తవ్యస్తమైంది. రాబడి లేక, బతుకు భారమై ప్రజాభవన్ సాక్షి గా ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

పథకాలు అమలు చేస్తే కేసీఆర్‌లా చేయాలి. ఆయన తీసుకొచ్చిన అన్ని పథకాలు అద్భుతమైనవే. కానీ, ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని కాంగ్రెస్.. కోడిగుడ్డుపై ఈకలు పీకినట్టు ఈ పథకాల వల్ల అధిక శాతం అనర్హులకు లబ్ధి జరుగుతున్నదని, నిధులు దుర్వినియోగమవుతున్నాయని దుష్ప్రచారం చేసింది. కానీ, కేసీఆర్ సర్కార్ పథకాల ఫలితాలు మన కండ్ల ముందే కనిపిస్తున్నాయి. రైతుబంధు వల్ల సాగువిస్తీర్ణం రెండింతలైంది, పంట దిగుబడి మూడింతలైంది. మొత్తంగా మన తెలంగాణ కోనసీమను మరిపించింది. అయినప్పటికీ, ఈ సంవత్సరం పంట దిగుబడి కాళేశ్వరం వల్ల రాలేదని, కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. బిడ్డెవరికి పుడితే ఏంటి పేరు తన దైతే చెల్లిపాయే అనే రీతిలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో ఆరు గ్యారెంటీలిస్తానని చెప్పి నోడిది నాలుకనా లేక తాటిమట్టనా అని తెలంగాణ ప్రజానీకం ప్రశ్నిస్తున్నది.

> ఇండ్లు కోల్పోయి రోడ్డునపడ్డ బాధితుల ఆక్రోశం, ఇంటి యజమానుల ఆత్మహత్యలతో సర్వం కోల్పోయిన కుటుంబాల ఆక్రందనలు, నేతన్నల ఆత్మబలిదానాల శోకాలను వింటూ వికృతానందం పొందుతున్న పాలకుల తీరు ఉమ్మడి పాలనను గుర్తుచేస్తున్నది.

*ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు.*

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం

నాంచారయ్య మెరుగుమాల



రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరపున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి.

2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహం భావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్ట